Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్
సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 150 | శుక్రవారం 7 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50




IRS PUBLICATIONS
irspublications12@gmail.com



## 21న తిరుమలకు రాష్ట్రపతి
# ద్రౌపది ముర్ము

**తిరుమల, సూర్య వాస్తవం:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ఓళ్లూరు చెరువుకు గండి..!

- అకస్మాత్తుగా 10 గ్రామాల్లోకి వరద నీరు
- నీట మునిగిన పంట పొలాలు
- సుమారు 500 ఎకరాల మేర పంట నష్టం
- పశువులు మృతి, విద్యుత్ స్తంభాలు ధ్వంసం



- మిగతా 2లో..

# నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగితే ఎన్డీఏ ఔట్

## వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ

**పాట్నా సూర్యవాస్తవం :** బీహార్ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగితే ఎన్డీఏ ప్రభుత్వం కుప్పకూలుతుందని కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ వ్యాఖ్యానించారు. గురువారం ఆమె బీహార్‌లో ఎన్నికల ర్యాలీ చేపట్టారు. దేశ అభివృద్ధికి అపారమైన కృషి చేసిన బీహార్ ప్రజల పట్ల ఎన్డీఏ ప్రభుత్వానికి గౌరవం లేదని అన్నారు. అభివృద్ధి పేరుతో కాకుండా మతం పేరుతో ఎన్డీఏకు ఓట్లు వేయాలని బీజేపీ నేతలు ప్రజలను డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికలు స్వేచ్ఛగా,

- మిగతా 2లో..



# బీజేపీ కీలుబొమ్మగా మారిన ఈసీఐ

## వైఎస్ షర్మిల


**అమరావతి, సూర్యవాస్తవం:** కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు స్వయం ప్రతిపత్తి సంస్థ కాదని, బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో

- మిగతా 2లో..



# నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

● కలిసికట్టుగా పనిచేయాలి ● జూబ్లీహిల్స్‌పై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, సూర్యవాస్తవం :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతిఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. సీఎం రేవంత్‌రెడ్డి సైతం గత నెల 31, ఈనెల ఒకటి, నాలుగు, ఐదు తేదీల్లో నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్‌షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో, క్షేత్రస్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్ర మాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతివ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్టు తెలిసింది. మొత్తం మంత్రులం దరికీ బాధ్యతలు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలకు దిశానిర్దేశం చేసినట్టు సమాచారం.

**సీఎం స్థాయిలో తొలిసారి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను రాష్ట్ర

- మిగతా 2లో..

# వన్ విజన్-వన్ డైరెక్షన్

## ఇదే ప్రభుత్వ విధానం - విజన్ యూనిట్లుగా సచివాలయాలు
## 'డేటా ఆధారిత పాలన' పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి సూర్యవాస్తవం :** 'వన్ విజన్- వన్ డైరెక్షన్' అన్నదే తమ ప్రభుత్వ విధానమని, దానికి అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ సింగిల్ టీమ్, సింగిల్ అప్రోచ్, సింగిల్ థీమ్‌తో అంతా పని చేద్దామన్నారు. గ్రామ సచివాలయాలను విజన్ యూనిట్‌లుగా మార్చుకుని, సమర్థవంతంగా వాటిని వినియోగించుకోవాలని అన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం

- మిగతా 2లో..



# నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగితే ఎన్డీఏ ఔట్

(మొదటి పేజీ తరువాయి)
నిష్పాక్షికంగా జరిగితే, ఎన్డీఏ ప్రభుత్వం కూలిపోతుందని అన్నారు. పేదలు, మహిళలు, యువత కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఓటు వేస్తారని అన్నారు. బీహార్‌లో గత మూడేండ్లలో 27 బ్రిడ్జీలు కూలిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వంలో మౌలికసదుపాయాల అభివృద్ధి కుంటుపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీజేపీ కీలుబొమ్మగా మారిన ఈసీఐ

(మొదటి పేజీ తరువాయి)
మాట్లాడారు. మోడీ మోసం మీద, ఎన్నికల సంఘం దగాపై రాహుల్ గాంధీ హైడ్రోజన్ బాంబు పేల్చారన్నారు. ఈ దొంగ ఓట్లు లేకుంటే కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచేది అని చెప్పారు. ఎన్నికల సంఘం తన బాధ్యతను విస్మరించి బిజెపి పక్షాన పనిచేస్తోందని మండిపడ్డారు.ఓటర్ జాబితా, సిసిటివి ఫుటేజ్, డిజిటల్ డేటా వంటి ఆధారాలు ఇవ్వకుండా ఎన్నికల సంఘం దాచి పెడుతోందని తెలిపారు. బిజెపికి ఎన్నికల సంఘం మరో ఆర్‌ఎస్‌ఎస్ వంటి వ్యవస్థ అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన 'ఓట్ చోర్ గద్దీ చోర్' ప్రచారానికి ప్రజలు విశేష స్పందన చూపారని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 17.65 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసి ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని వివరించారు. ఈ సంతకాలను డిల్లీకి పంపిస్తున్నామని చెప్పారు.

# వన్ విజన్-వన్ డైరెక్షన్

(మొదటి పేజీ తరువాయి)
పని చేయాలన్నారు. ప్రస్తుతం డేటా ఆధారిత పాలన అత్యంత కీలకంగా మారిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. అంగన్వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలన్నారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు డేటా లేక్ వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. కేంద్రం తీసుకువచ్చిన డిజి లాకర్‌ను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నప్పుడు మళ్లీ ప్రజల్ని కార్యాలయాలకు రప్పించడం ఎందుకన్నది ఆలోచించాలన్నారు. రెవెన్యూ శాఖ సహా ఇతర అన్ని శాఖలు సేవలు వీలైనన్ని ఆన్‌లైన్‌లో లేక వాట్సాప్ గవర్నెన్స్‌లో అందాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు.. వాటికి గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో అలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాంగం అందించే నాణ్యమైన సేవలతోనే రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఏఐ వాటితే జిఒల ద్వారా లిటిగేషన్లురాకుండా నివారించవచ్చన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులు, శాఖాధిపతులు హాజరవ్వగా, వర్చువల్‌గా జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు హాజరయ్యారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

(మొదటి పేజీ తరువాయి)
ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. సాధారణంగా ఉప ఎన్నికల ప్రచారానికి సీఎం స్థాయిలో ప్రచారం చేయలేదు. రేవంత్‌రెడ్డి మాత్రం పలుమార్లు కార్నర్ మీటింగ్‌లు, ఇతరాల పేర పలుమార్లు నియోజకవర్గంలో కాలుపెట్టారు. మంత్రులకు సైతం ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ కార్యాచరణ ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కావస్తున్నది. త్వరలో రెండో ఏడాది ప్రజా విజయోత్సవాలు సైతం ఘనంగా నిర్వహించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేకంగా కమిటీనీ సైతం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల దృష్టికి తీసుకుపోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర స్టార్‌క్యాంపెయినర్లకు చెబుతున్నారు. దీన్ని ప్రభుత్వ పరిపాలనకు రెఫరెండమ్‌గా భావిస్తున్నట్టు సమాచారం. ఇక్కడ తేడా వస్తే ఢిల్లీలో ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉన్నాయని సీఎంతోపాటు మంత్రులూ భావిస్తున్నట్టు గాంధీభవన్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈతరుణంలో కాలుకుబలపం కట్టుకుని ప్రచారంలో తిరుగుతున్నారు. గతంలో ముఖ్యమంత్రులు ఎవరూ ఉప ఎన్నికల ప్రచారానికి రాలేదు. కేవలం ఒకే ఒక్క బహిరంగసభకు వచ్చి ప్రచారం చేసి వెళ్లిపోయేవారు. ఇప్పుడు బీఆర్‌ఎస్ అధినేత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బాధ్యతను కేటీఆర్‌కు అప్పగించారు. ఇంతవరకు కేసీఆర్ ప్రచారానికి రావడం లేదు. ఈనెల 11 పోలింగ్ ఉన్న విషయం విదితమే. తొమ్మిదో తేదీ వరకే ప్రచారం చేయడానికి అవకాశం ఉంది. ఇంకా రెండు రోజులే బహిరంగ ప్రచారం మిగిలుంది. ఎన్నికకు నాలుగు రోజులుంది. ఈనేపథ్యంలో ఆయా ప్రయివేటు సంస్థల సర్వేలు, ఇతర ఏజెన్సీల నుంచి నివేదికలు తెప్పించుకు ఇటు సీఎం రేవంత్, అటు ప్రతిపక్ష నేత కేసీఆర్ తమ బలాబలాలు బేరీజువేసుకుంటున్నట్టు సమాచారం. సర్కారుకు ఇది సవాల్ కానుంది. గత పదేండ్లుగా బీఆర్‌ఎస్ సర్కారు జూబ్లీహిల్స్‌ను పట్టించుకోలేదని కాంగ్రెస్ నేతలు ప్రచారంలో ఓటర్లకు వివరిస్తున్నారు. హైదరాబాద్‌ను నిర్లక్ష్యం చేశారంటూ ఆరోపణలు, విమర్శలకు దిగుతున్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రతియేటా నగరాభివృద్ధికి రూ.10 వేల కోట్లు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్నారు. ఇదిలావుండగా బీఆర్‌ఎస్ మరోలా ప్రచారంయుద్ధం చేస్తున్నది. తాము ఐటీని భారీస్థాయిలో అభివృద్ధి చేశామని బీఆర్‌ఎస్ నేతలు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ తరపున నవీన్‌యాదవ్, బీఆర్‌ఎస్ తరపున మాగంటి సునీత మధ్య బరి ఆసక్తికరంగా మారింది. దేశవ్యాప్తంగా ఈ ఎన్నిక పట్ల ఆసక్తి నెలకొంది.

# ఓళ్లూరు చెరువుకి గండి

**కేవీబీపురం, పబ్లిక్ టుడే :** అప్పుడే తెల్లవారుతోంది. ప్రజలు ఒక్కొక్కరిగా నిద్రలేచేస్తున్నారు. అంతలోనే జలవిలయం మొదలైంది. ఒళ్లూరు రాయల చెరువుకు గండి పడటంతో చెరువుకట్ట తెగిపోయి నీరు ఉధృతంగా గ్రామాలపైకి దూసుకెళ్లింది. క్షణాల్లోనే కళత్తూరు, రాజులకండ్రిగ, పూడి, పాతపాలెం గ్రామాలు నీటిమయం అయ్యాయి. వందలాది ఇళ్లలోకి వరద నీరు చొరబడటంతో ప్రజలు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ప్రజల కళ్లముందే పంటలు పూర్తిగా నీట మునిగిపోయాయి. కొన్నిచోట్ల నిల్వ ఉన్న ధాన్యం పాడైపోయింది. వాహనాలు, పశువులు నీటి ప్రవాహంలో కొట్టు-కుపోయాయి. ప్రాణాల మీదకు వచ్చింది అనుకున్న కుటుంబాలు మేడలపైకి చేరి ప్రాణాలు కాపాడుకున్నారు. అయితే అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు. ఉదయం నుంచి విపత్తు నిర్వహణ సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు వేగంగా చేపట్టారు.

### కళ్లెదుటే.. విలయం

కేవీబీ పురం మండలంలోని ఒళ్లూరు రాయల చెరువు కట్ట తెగి జల విలయం జరిగింది. గురువారం ఉదయం అకస్మాత్తుగా గండిపడటంతో పరిసర గ్రామాలు ముంపుకు గురయ్యాయి. ఒళ్లూరు, పాతపాలెం, కళత్తూరు, ఎంఏ రాజుల కండ్రిగ, మహదేవపురం, కాట్రపల్లి గ్రామాల్లో నీరు ఉధృతంగా ప్రవహించి వందల ఎకరాల వరి, మిర్చి, కూరగాయల పంటలు నీటమునిగాయి. కళ్లముందే నిముషాల వ్యవధిలో వరదనీరు గ్రామాలను చుట్టుముట్టింది. సమాచారం తెలిసి ప్రాణాలను కాపాడుకోవాలన్న ఆలోచన వచ్చేలోపే హఠాత్తుగా వరద గ్రామాలను ముంచింది. ప్రజలు ఇంటి మేడలపైకి వెళ్లి ప్రాణాలను కాపాడుకున్నారు.

### చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం

ముంపు గ్రామాలకు ముందే సమాచారం తెలిసి ఉంటే ఇంత ప్రమాదం జరిగి ఉండేది కాదని ప్రజలు వాపోయారు. చెరువు కట్ట బలహీనంగా ఉందని గ్రామస్తులు పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ ఎటు-వంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. రాయల చెరువు ఆయకట్టు సుమారు 1,500 ఎకరాల వరకూ ఉందని రైతులు తెలిపారు. చెరువు సామర్థ్యం సుమారు 0.75 టీఎంసీగా ఉన్నందున భారీ వర్షాలతో చెరువు నిండు కుండా ఉండటంతో వరద నీరు ఉధృతంగా ప్రవహించిందని అధికారులు పేర్కొన్నారు.

### లోతట్టు- ప్రాంతాల్లో నీటి ముట్టడి

కళత్తూరు, హరిజనవాడ ప్రాంతాల్లో చెరువు నీరు ఉధృతంగా దూసుకువెళ్లడంతో లోతట్టు ఇళ్లలోకి నీరు చేరింది. సుమారు ఎనిమిది అడుగుల ఎత్తు మేర నీరు ఎగిసిపడుతూ బాధిత గ్రామాలను చుట్టేసింది. మానవ నష్టం లేకపోయినా వరదల ఉధృతిలో పలు మూగజీవాలు కొట్టుకుపోయాయి. వరద నీటి ప్రవాహంలో ద్విచక్ర వాహనాలు ,ఆటోలు, ట్రాక్టర్లు, పశువులు, కోళ్లు, కుక్కలు కొట్టుకు పోయాయి. కళ్లముందే వరదల్లో పశువులు, మేకలు బొమ్మల్లా కొట్టుకొని పోతూ ఉంటే కాపాడుకోలేని పరిస్థితిలో ఉండిపోయామని కన్నీటి పర్యంతమయ్యారు. వరదల్లో జరిగిన నష్టాలను పాడి, వ్యవసాయ, ఆర్ అండ్ బీ, విద్యుత్, ఉద్యానవన పంటల నష్టంపై జిల్లాలోని సంబంధించిన అధికారులు బాధిత గ్రామాల్లో బృందాలుగా ఏర్పడి బాధిత కుటు-ంబాలతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అధ్యయనం చేస్తున్నారు.

### పొలాల్లో ఇసుక మేటలు

ఒళ్లూరు, పాతపాలెం, కళత్తూరు, ఎంఏ రాజుల కండ్రిగ, మహదేవపురం, కాట్రపల్లి గ్రామాలకు సంబంధించిన పంట పొలాలన్నీ నదులను తలపించేలా వరద నీరు నిలవ చేరింది. సుమారు రెండువేల ఎకరాల్లో రాళ్లు, ఇసుక మేటలు ఏర్పడ్డాయి. వరద ఉధృతి గ్రామాలకే కాకుండా శ్రీకాళహస్తి పిచ్చాటూరు ప్రధాన మార్గంపై బీభత్సం సృష్టించడంతో రెండు గంటలపాటు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ప్రమాదం రాత్రి జరిగి ఉంటే ప్రాణనష్టం జరిగేదని గ్రామస్తులు తెలిపారు. కళ్లముందే జరిగిన ఉపద్రవాన్ని చూసి ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. తగ్గిన తర్వాత ఇళ్లలో బురదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పట్టించుకోని అధికారులు** రాయలచెరువు జలాశయాన్ని 1965 వ సంవత్సరంలో 750 మీటర్ల పొడవుతో రెండు కొండలను కలిపేలా చెరువు కట్ట నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 10 మీటర్ల లోతు, 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు యొక్క నీటి సామర్థం 88.29 మిలియన్ క్యూబిక్ అడుగులు. దీని నిర్మాణం చేపట్టిన అప్పుడప్పుడు చిన్న చిన్న బోగడలు పడి నీరు పోవడం, తాత్కాలికంగా మట్టి మూటలు పేర్చడం చేసేవారు. తర్వాత 2014లో నీరు చెట్టు పథకంలో కట్టకు మరమత్తులు చేపట్టారు. ఆ తరువాత పాలకులు చెరువును పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో కట్ట బాగా బహీనపడి, పర్యవేక్షణ కరువై లేక నేడు సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది.

### రైతుల అనుమానం

నీటి పారుదల శాఖ అధికారులు మాత్రం.. చెరువు కట్టకు ఎలుకలు, పందికుక్కులు రంధ్రాలు చేయడం ద్వారానే బొగడా పడి క్రమేణా కట్ట తెగే వరకు వచ్చిందని చెబుతున్నారు. చెరువు కట్ట తెగిపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సహజ ప్రమాదమా లేక ఎవరి నిర్లక్ష్య ఫలితమా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల చెరువు మరమ్మతులకు నిధులు కేటాయించినప్పటికీ పనులు నాణ్యతలేమిగా జరిగాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గండి పడింది కాదు ఎవరో గండి కొట్టారేమో అని కొందరు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు.

### సహాయక చర్యలు చేపట్టిన అధికారులు

రాయల చెరువు తెగి వరద ఉధృతికి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు వైద్య సేవలు డాక్టర్ రాంనాయక్ బృందం ప్రారంభించింది. వరదలో మునిగిన పశువులకు వైద్య సేవలు డాక్టర్ పార్తిబన్ బృందం చికిత్స అందించారు. చనిపోయిన పశువులు, మేకల వివరాలను సేకరించడంలో సచివాలయ పశు సంవర్ధక శాఖ సహాయకులు నిమగ్నం అయ్యారు.



## గగన్ యాన్‌కు
# రెడీ అవుతున్న భారత్




**బెంగళూరు, సూర్య వాస్తవం, నవంబర్ 6:** భారత అంతరిక్ష చరిత్రలో అపూర్వ ఘట్టానికి నాంది పలకనున్నారు. ఆరు దశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం మొదలు కాబోతోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మోఖీా చేపట్టిన మానవ సహిత అంతరిక్ష మిషన్ గగనయాన్ ప్రాజెక్టులో తొలి అడుగు వచ్చే నెలలోనే పడబోతోంది..డిసెంబర్‌లో జరగనున్న మిషన్ ఈ దిశలో మొదటి ముఖ్యమైన అడుగు. ఈ ప్రయోగంలో వ్యోమిత్రఅనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోను స్పేస్‌లోకి పంపనున్నారు.కొన్ని సంవత్సరాలుగా మన పరిశోధన సంస్థలు ఈ ఈ స్పేస్ రోబో ను రూపొందించాయి. ఈ మిషన్‌లో ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్ సిస్టమ్, అవియానిక్స్, సేఫ్టీ ప్రోటోకాల్‌లు, లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు వంటి భాగాలను అసలు అంతరిక్ష పరిస్థితుల్లో పరీక్షించనున్నారు. వ్యోమిత్ర స్పేస్ ఫ్లైట్ సేకరించే డేటా, భవిష్యత్తులో మానవ యాత్రల భద్రతా ప్రమాణాల కోసం కీలకంగా ఉపయోగపడుతుంది.గగనయాన్ మిషన్ భారత అంతరిక్ష చరిత్రలో కొత్త యుగాన్ని ప్రారంభించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన క్రూస్ మాడ్యూల్, సర్వీస్ మాడ్యూల్, ఎస్కేప్ సిస్టమ్ వంటి కీలక టెక్నాలజీలను పరీక్షిస్తోంది. దీని లక్ష్యం ? భారతీయ వ్యోమగాములను భవిష్యత్తులో భూమి చుట్టూ కక్ష్యలోకి పంపి, సురక్షితంగా తిరిగి తీసుకురావడం.వ్యోమిత్ర ఫ్లైట్ విజయవంతమైతే, భారత్ మానవ అంతరిక్ష యాత్రకు సాంకేతికంగా సిద్ధమవుతుంది. ఇది మన మోఖీా ధృఢ సంకల్పానికి ప్రతీక. స్వదేశీ రాకెట్ ఇంజినీరింగ్, స్పేస్ రోబోటిక్స్, లైఫ్ సపోర్ట్ టెక్నాలజీలు వంటి రంగాల్లో మనం ఎంత పురోగతి సాధించామో ఈప్రయోగం ద్వారా భారత్ ప్రపంచానికి చాటనుంది. ఇప్పటివరకు ఈ స్థాయికి చేరుకున్న దేశాలు కేవలం అమెరికా, రష్యా, చైనా మాత్రమే. గగనయాన్ ద్వారా భారత్ ఆ జాబితాలో చేరడం, శాస్త్రసాంకేతిక రంగంలో మైలురాయిగా నిలుస్తుంది.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రస్తుతం తన చరిత్రలోనే అత్యంత విస్తృతమైన ప్రణాళికను అమలు చేస్తోంది. 2026 మార్చి నాటికి ఏడు కీలక మిషన్‌లను పూర్తి చేయడం, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న ఐదేళ్లలో 50 రాకెట్ లాంచ్‌లు అనే విజన్ సాధించడం ఈ వ్యూహం యొక్క ప్రధాన భాగం. ఈ ప్రణాళికలో కేవలం రాకెట్ ప్రయోగాల సంఖ్య పెరగడం మాత్రమే కాదు మానవ అంతరిక్ష ప్రయాణం, భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం,దీర్ఘకాల మిషన్‌లు వంటి కొత్త దిశల్లోనూ ఇస్రో పయనించనుంది.చంద్రయాన్ సక్సెస్ చేసి.. మంగళయాన్‌ను విజయవంతం చేసిన భారత్.. తన గగనయాన్ ప్రాజెక్టు తర్వాత మరో భారీ టార్గెట్ పెట్టుకుంది. గగనయాన్ ప్రాజెక్ట్‌ను విస్తరించి,భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం కూడా ఇందులో భాగంగా చేర్చారు. దీని కోసం ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌ను ?20,193 కోట్లకు (సుమారు వి2.4 బిలియన్) పెంచింది. ఈ బడ్జెట్ కేవలం గగనయాన్ మానవ యాత్రలకే కాదు 2028 వరకు సాగే దీర్ఘకాల మిషన్‌లు, స్పేస్ స్టేషన్ మాడ్యూల్ డిజైన్, లాంగ్–డ్యూరేషన్ లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు అభివృద్ధికి కూడా వినియోగిస్తారు. ఈ విస్తృత ప్రోగ్రామ్‌లో 600కి పైగా భారతీయ వెండర్లు, పరిశ్రమలు, టెక్ స్టార్టప్‌లు పాల్గొంటున్నాయి. ఇది స్వదేశీ పరిశ్రమలకు అంతరిక్ష రంగంలో పెద్ద అవకాశాలను తెరుస్తోంది. స్పేస్ హాబిటేషన్, రోబోటిక్ అసిస్టెన్స్, ఆటోమేటెడ్ కంట్రోల్ వంటి సాంకేతిక రంగాల్లో భారత్ తన నైపుణ్యాన్ని ప్రపంచానికి చూపించబోతోంది.

భారత స్పేస్ స్టేషన్ ? 2035 నాటికి లక్ష్యం

భారత స్పేస్ స్టేషన్ నిర్మాణానికి పునాది వేస్తోంది. ఈ ప్రాజెక్ట్ 2035 నాటికి పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుత బడ్జెట్‌లోని భాగం ప్రారంభ పరిశోధన, హ్యాబిటాట్ మాడ్యూల్ డిజైన్, ఆక్సిజన్ మరియు వాటర్ రీసైక్లింగ్ సిస్టమ్‌లు, స్పేస్ పవర్ జనరేషన్ టెక్నాలజీలు వంటి విభాగాలకు కేటాయించారు. భారత స్పేస్ స్టేషన్ ద్వారా భూమి చుట్టూ స్వతంత్రంగా మానవ యాత్రలు, ప్రయోగాలు, పరిశోధనల సామర్థ్యాన్ని సాధించబోతోంది. ఇది అమెరికా రష్యా, చైనా తర్వాత స్వతంత్ర స్పేస్ స్టేషన్ కలిగిన అరుదైన దేశాల జాబితాలో భారత్‌ను నిలబెట్టనుంది.

## 24 నుంచి
# పార్లమెంటు సమావేశాలు



**న్యూఢిల్లీ , సూర్య వాస్తవం, నవంబర్ 6:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు నవంబర్ చివరి వారంలో ప్రారంభం కానున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటు ఉభయ సభలు ఈనెల 24 లేదా 25 నుంచి సమావేశం అవుతాయని పేర్కొన్నాయి. డిసెంబర్ 19 వరకు ఇవి కొనసాగుతాయని చెప్పాయి. కాగా ఈసీచేపట్టిన దేశవ్యాప్త ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ ఓట్ చోరీ అంటూ విమర్శలు గుప్పిస్తున్న విపక్షాలు దీనిపై చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. యూఎస్ టారిఫ్స్ పైనా ప్రస్తావించవచ్చని సమాచారం.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు

**విజయవాడ, సూర్య వాస్తవం, నవంబర్ 6:** ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొదించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి? తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్‌కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్‌సైట్ (ఇ·తీటజీ.జీజూ.ఐనీల.తిని)లోకి వెళ్లి లింక్‌పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ



అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

**2028 నాటికి చట్టబద్ధత**

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డిఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఏకపక్ష మద్దతు..**


పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అమరావతి చుట్టూ ఓఆర్ఆర్

**రాజమండ్రి, సూర్య వాస్తవం, నవంబర్ 6:** అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టి చెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొం దూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

# ఇక ఏఐ సాయంతో తిరుమల దర్శనం

**తిరుమల, సూర్య వాస్తవం, నవంబర్ 6:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం కొండకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే సాంకేతికత సాయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో శ్రీవారి భక్తులకు రెండు గంటల్లోగా దర్శనం కల్పించే ఆలోచనను టీటీడీ గతంలో చేసింది. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావటంతో పాటుగా కొంతమంది నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఏఐ సాయంతో రెండు గంటల్లో శ్రీవారి దర్శనం గురించి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియపై కాస్త వెనుకడుగు వేసిన టీటీడీ .. మరోసారి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించే ఆలోచన చేస్తోంది. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఏఐ సాయంతో తిరుమల శ్రీవారి దర్శనం గురించి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ ద్వారా రెండు గంటల్లో శ్రీవారి దర్శనం కల్పించాలనే ఆలోచన గతంలో చేసినట్లు బీఆర్ నాయుడు వివరించారు. అయితే ఓ వర్గం నుంచి వ్యతిరేకత



వ్యక్తమైందన్నారు. టీటీడీ నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో త్వరలోనే ఈ ఏఐ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయని బీఆర్ నాయుడు చెప్పుకొచ్చారు.భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తున్నామని.. లడ్డూ ప్రసాదంలోనూ చాలా మార్పులు చేశామన్నారు. ప్రస్తుతం లడ్డూ ప్రసాదాలు 10 రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తుల నుంచ్ స్పందన వస్తోందన్నారు. తిరుపతివాసులు మూడు వేల మందికి ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నామని వివరించారు. తిరుమల కాటేజీలకు దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించామని.. టీటీడీలోని అన్యమతస్తులను కూడా కొంతమందిని ఉద్యోగాల నుంచి తొలగించామన్నారు. తిరుమల శ్రీవారి బ్రేక్ దర్శనాల విషయంలోనూ మార్పులు చేశామని బీఆర్ నాయుడు వివరించారు. ఉదయం పదిన్నరకు ఉండే బ్రేక్ దర్శనాలను తెల్లవారుజామునకు మార్చామన్నారు. శ్రీవాణ ట్రస్టు కింద 5 వేల ఆలయాల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో గుడులు, భజన మందిరాలు నిర్మించనున్నట్లు తెలిపారు.మరోవైపు తిరుమల తరహాలో టీటీడీ ఆధ్వర్యంలోని ఆలయాల్లో నిత్యాన్నదానం అమలు చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు. తిరుపతి తిరుమల మధ్యన ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతామని టీటీడీ ఛైర్మన్ చెప్పుకొచ్చారు. కేంద్ర మంత్రి కుమారస్వామి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామన్నారని.. వాటిని తిరుపతి, తిరుమల మధ్య నడపనున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయం నిర్మిస్తామన్న టీటీడీ ఛైర్మన్.. కరీంనగర్‌లో రూ.30 కోట్లతో , దుబ్బాకలో రూ.4.5 కోట్లతో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

# మురిసిన పేగు బంధం

- తప్పిపోయిన ఐదేళ్ల చిన్నారిని వెతికి 3 గంటల వ్యవధిలో అప్పగించిన అనంతపురం టూటౌన్ పోలీసులు
- అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, నవంబర్ 6:** ధర్మవరం పట్టణం కదిరిగేట్‌కు చెందిన బాలం కీర్తి తన కూతురు అలేఖ్య (5 సం.,) ను వెంటబెట్టుకుని బర్త్ సర్టిఫికెట్ కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చింది. గురువారం నాడు ఉదయం 7.30 గంటల సమయంలో పాపను మెయిన్ గేట్ దగ్గర ఇసుకలో వదిలేసి బయటకి టిఫిన్ కోసం వెళ్ళింది. తిరిగి వచ్చి చూడగా పాప కనబడలేదు. ఈమేరకు ఆమె పోలీసులకు పిర్యాదు చేసింది. టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ వెంటనే స్పందించారు. సి.ఐ తో పాటు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి గాలించారు. చిన్నారి ఆచూకీ కనుక్కొని 3 గంటల వ్యవధిలో తల్లికి అప్పగించడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసింది. టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులను జిల్లా ఎస్పీ పి. జగదీశ్ అభినందించారు. సి.ఐ తో పాటు జిల్లా సర్వజన ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసుస్టేషన్ ఎస్సై సాకే త్రిలోక్ నాథ్ ఉన్నారు.

### దృఢ సంకల్ప దీక్షకు మద్దతు తెలిపిన

## అనంతపురం జిల్లా వాల్మీకి నాయకులు



అనంతపురం టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 6: వాల్మీకుల ఎస్ టి సాధన మరియు హక్కుల కోసం ఈ నెల 10వ తేదీన కర్నూలు లో జరిగే దృఢ సంకల్ప దీక్షలో పాల్గొవలసిందిగా ఆహ్వానిస్తూ అనంతపురం జిల్లా వాల్మీకి నాయకులు త్రిభువన్ తేజా,అమరావతి హాస్పిటల్ అధినేత అంకే ముత్యాలు మరియు వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట అధ్యక్షుడు కూడేరు బ్రహ్మయ్య గార్ల చేతుల మీదుగా దృఢ సంకల్ప దీక్షకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏపీ వాల్మీకి బోయ సంఘం ఉపాధ్యక్షుడు కేశవ,జిల్లా అధ్యక్షుడు మాధవయ్య, జిల్లా కార్యదర్శి చలపతి, నగర అధ్యక్షుడు కుళ్ళాయప్ప,ప్రధాన కార్యదర్శి ముత్యాలు,కూడేరు మండల యూత్ అధ్యక్షులు వీరా మరియు వాల్మీకి నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను కలసిన

## ఏపీ వాల్మీకి బోయ సంఘం నేతలు



**అనంతపురం టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 6:** వాల్మీకుల ఎస్ టి సాధన మరియు హక్కుల కోసం ఈ నెల 10వ తేదీన కర్నూలు లో జరిగే దృఢ సంకల్ప దీక్షలో పాల్గొవలసిందిగా ఆహ్వానిస్తూ జిల్లా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా దృఢ సంకల్ప దీక్షకు సంబంధించిన పోస్టర్లను స్థానిక ఎంపీ ఆఫీసు నందు విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏపీ వాల్మీకి బోయ సంఘం ఉపాధ్యక్షుడు కేశవ,జిల్లా అధ్యక్షుడు మాధవయ్య, జిల్లా కార్యదర్శి చలపతి, నగర అధ్యక్షుడు కుళ్ళాయప్ప,ప్రధాన కార్యదర్శి ముత్యాలు, బికెఎస్ ఆదినారాయణ, కూడేరు మండల యూత్ అధ్యక్షులు వీరా మరియు వాల్మీకి నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే రెడ్ క్రాస్ ధ్యేయం

### రక్త నిధి ఏర్పాటుకు చర్యలు - పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

### అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి వెల్లడి





**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 6:** మానవ సేవే రెడ్ క్రాస్ ధ్యేయమని, సభ్యులందరూ సేవా భావంతో పనిచేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనమయ్య జిల్లా శాఖ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో ఉన్న రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా శాఖ మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో త్వరలో రక్తనిధిని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సభ్యులు వారి వారి ప్రాంతాలలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రెడ్ క్రాస్ సభ్యులందరూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సామాజిక సేవ చేయాలనే ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని తీసుకోవాలన్నారు. సభ్యులందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలన్నారు. “కరుణ, నిబద్ధతతో మానవ సేవ” అనే రెడ్ క్రాస్ ధ్యేయాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ధీరజ్ కునుబిల్లి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డి ఆర్ ఓ మధుసూదన్ రావు లను గౌరవ సూచికంగా కలిసి రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవల గురించి వారికి తెలియజేశారు. అనంతరం వారికి పుష్ప గుచ్ఛమిచ్చి శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా షరీఫ్, ట్రెజరర్ వేణుగోపాల్, సభ్యులు మడితాటి నరసింహారెడ్డి, డాక్టర్ మహేశ్వర రాజు, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డి ఆర్ జగదీష్ , ఐపీఎల్ క్రికెట్ ప్లేయర్ (సీఎస్‌కే) హరి శంకర్, అంతర్జాతీయ ఫెన్సింగ్ చాంపియన్ కుమారి బేబీ తదితరులు పాల్గొన్నారు.



# వాటర్‌షెడ్‌లో జరిగిన 2వేల పనులకు జల హారతి


### ప్రజలకు అంకితం చేసిన టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 6:** మండల కేంద్రంలోని బి.ఎర్రగుడి గ్రామం నందు వాటర్ షెడ్ ప్రాజెక్టులో జరిగిన 2000 పనులకు గురువారం రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మండలం టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్ మోహన్‌లు జలహారతి ఇచ్చి పనులను జాతికి అంకితం చేయడం జరిగినది. ఈ వాటర్‌షెడ్ వలన భూగర్భ జలాలు గణనీయంగా పెరగడంతో వాటర్ షెడ్ గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం చాలా వెనుకబడిన ప్రాంతమని వాటర్ షెడ్ల నిర్మాణం వలన భూగర్భజలాలు పెరిగి రైతులు వాటిని వ్యవసాయానికి, పండ్ల తోట్ల పెంపకానికి ఉపయోగపడతాయని కావున రైతులు ప్రతిఒక్క నీటిబొట్లును ఒడిసి పట్టుకోవాలని గ్రామాలలో మరిన్ని చెక్ డ్యామ్‌లు నిర్మించేందుకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి దృష్టికి వెళ్లి గ్రామాలలో నీటి నిల్వలు పెరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంత్రి సోదరులు ఇప్పటికే మండలంపై ప్రత్యేక దృష్టి సారించి వెలిగల్లు నుండి ప్రతి గ్రామానికి నీటిని వదిలి నీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్, వెంకటరత్నం, ఏపీడి వాటర్‌షెడ్ లక్ష్మినరసయ్య, పివో వెంకట్రామిరెడ్డి, జేఈ నరసింహారెడ్డి, వెంకటరమణ దామోదర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ జయరాం, మోహన్‌రెడ్డి, సురేంద్రరాజు, లక్ష్మీరాజు, సర్పంచ్‌లు, వాటరషెడ్ ఛైర్మెన్లు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# పంచాయతీలకు నిధులు కేటాయించడంలో జాప్యం ఎందుకు

### సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 6:** లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనేక పంచాయతీలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం, రెడ్డివారి పల్లి పంచాయతీ పరిధిలోనే బాట మాదిగపల్లెలో ఉన్న తాగునీటి సమస్యపై మహిళలతో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు మంజూరైన నిధులు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే అనేక గ్రామాలలో పబ్లిక్ బోర్లు చేతి పంపులు వచ్చి నెలలు గడుస్తున్న పంచాయతీ కార్యదర్శులు సర్పంచులకు చెప్పినప్పటికీ తమకు నిధులు రాలేదని గ్రామాలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నెలలో ఒక్కరోజైనా పంచాయితీ వీధుల్లో దోసెడు బ్లీచింగ్ పౌడర్ చల్లారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలను నిర్వీర్యంచేసి గ్రామ స్వరాజ్యం తెస్తానని చెప్పి గ్రామ పంచాయతీ వ్యవస్థను నాశనంచేసిన ఆ ప్రభుత్వ హయాంలో ఏదైనా అవినీతి జరిగి ఉంటే విచారణ జరిపి ఆ సర్పంచ్ కార్యదర్శులపైన చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీలకు నిధులను ఆపడం సబవు కాదన్నారు. ఇప్పటికే తాగునీటి సమస్య శానిటేషన్,వీధి దీపాలు, డ్రైనేజీ కాలువలు, కనీస మౌలిక సదుపాయాలు లేవాన్ని అన్నారు. తక్షణం ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు, స్పందించి నిధులు మంజూరు, చేయగలరని డిమాండ్ చేశారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# నేటి నుంచి రెవెన్యూ క్రీడలు

## అన్ని ఏర్పాట్లు పూర్తి - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, నవంబర్ 6:** అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను నిర్వహించడం జరుగుతోందని, రెవెన్యూ క్రీడల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. గురువారం ఆర్డీటీ స్టేడియంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవములకు సంబంధించిన రిహార్సల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతున్నాయన్నారు. ఈ క్రీడల్లో రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగులు పాల్గొనడంపట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందులో రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, తదితరులు పాల్గొనడం జరుగుతుందన్నారు. అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు అనంతపురం జిల్లాలో నిర్వహించడం జరుగుతోందని, ఈ క్రీడలను ఇంతకు ముందు నిర్వహించిన విధంగానే విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈరోజు రిహార్సల్స్ నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములకు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొనడం జరుగుతోందని, ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి. రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీఓలు కేశవ నాయుడు, శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, మల్లికార్జున రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జున, రమేష్ రెడ్డి, తిప్పేనాయక్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీ సోమశేఖర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, సత్యసాయి ఏపీఆర్ఎస్ఏ ప్రెసిడెంట్ మధునాయక్, మీడియా ఇంచార్జి మునివేలు, డిఎస్డీఓ మంజుల, తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం

## కళ్యాణదుర్గం అబ్జర్వర్ నాగేశ్వరరావు యాదవ్




**డోన్, సూర్య వాస్తవం, నవంబర్ 6:** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో భక్త కనకదాస విగ్రహ ఆవిష్కరణకు, రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించుటకు విచ్చేయుచున్న విద్యా శాఖ, ఐటీ మినిస్టర్ లోకేష్ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ఎమ్మెల్యే సురేంద్రబాబు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, కళ్యాణదుర్గం అబ్జర్వర్ వై.నాగేశ్వరరావు యాదవ్, టీడీపీ నాయకులు, బీసీ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు బీసీల అభివృద్ధికి, రాష్ట్రభివృద్ధికి పాటుపడుతున్న లోకేష్ బాబుకి అపూర్వ స్వాగతం పలుకుటకు సిద్ధం చేయడం జరిగింది. ప్రతి ఒక్క టీడీపీ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలనీ పిలుపునివ్వడం జరిగింది.

# విద్యార్థులకు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ అభినందనలు






**పామిడి, సూర్యవాస్తవం, నవంబర్ 6:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తైక్వాండో పోటీలలో పామిడి పట్టణంలో అంబేద్కర్ కాలనీకి చెందిన చెందిన గుడిసె దుర్గన్న,లక్ష్మీదేవి ల కుమార్తె మౌనిక అండర్-17.. 63 కేజీల విభాగంలో ఏలూరు పట్టణం శనివారపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్నందు నిర్వహించిన 69వ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించింది. మరియు రేపల్లె నందు గల బాపట్లలో నిర్వహించిన అండర్14 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో బెస్తవీధికి చెందిన బెస్త తరుణ్ సాయి 23 కేజీల విభాగంలో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అభినందించారు. ముమ్ముందు మరిన్ని విజయాలతో ఉన్న ఊరికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

### మద్యం తాగి వాహనాలు నడిపిన

# ఐదుగురికి జైలు శిక్ష



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 6:** రాయచోటి పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ గురువారం పట్టుబడిన మొత్తం 09 మందిని కోర్టులో హాజరుపరచగా, రాజశ్రీ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అయిన తేజస్విని( ఇంచార్జ్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ కోర్ట్, రాయచోటి) గారు నలుగురికి ఒక్కొక్కరికి 11000/- చొప్పున మరియు లి5 మందికి ఒక్కొక్కరికి 3 రోజుల సాధారణ జైలు శిక్షలిచొప్పున శిక్ష విధించడం అయింది. వీరు ప్రస్తుతం రాయచోటి సబ్ జైలు నందు శిక్ష అనుభవిస్తున్నారు. రాజశ్రీ అన్నమయ్య జిల్లా ఎస్పీ సూచనల మేరకు రాయచోటి పట్టణంలో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బీవీ చలపతి ఆధ్వర్యంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఈ నెలలో పట్టుబడిన 09 మందిని ఈ దినం కోర్టు హాజరుపరచగా పై విధంగా శిక్ష విధించబడింది. సమాజ శ్రేయస్సు దృష్ట్యా రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా పోలీస్ వారు ఎన్నిసార్లు సూచనలు చేసిన పెడచెవిన పెట్టి, రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తూ నాకేం కాదులే అనే ఉద్దేశంతో వాహనాలు నడిపే వారికి ఇదొక గుణపాఠం. భవిష్యత్తులో కూడా మీ శ్రేయస్సు మీ కుటుంబ శ్రేయస్సు మరియు సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మరింత పటిష్టంగా ఇటువంటి డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. మరియు మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి భవిష్యత్తులో మరింత జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటాం అన్నారు

# 9న ఉచిత కంటి వైద్య శిబిరం




**పామిడి, సూర్య వాస్తవం, నవంబర్ 6:** పామిడి బావసార క్షత్రియ కళ్యాణ మండపం. నందు ఈనెల 09-11-25 తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు ఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు,డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

### మేజర్ పంచాయతీ సెక్రటరీగా

# ఈవోపీఆర్డీ చంద్రమౌళి బాధ్యతలు స్వీకరణ



**కనేకల్, సూర్య వాస్తవం నవంబర్ 6:** కనేకల్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీకి పంచాయతీ సెక్రటరీగా ఈవోపీఆర్డీ చంద్రమౌళి ఇంచార్జ్గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మేజర్ పంచాయతీ సెక్రటరీగా పనిచేసిన ప్రసాద్ ఈవోపీఆర్డి పదోన్నతి పొంది సత్యసాయి జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రమౌళికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ చంద్రమౌళి మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, పంచాయతీ కార్యకలాపాలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తాను" అని పేర్కొన్నారు.గ్రామస్థులు, సిబ్బంది చంద్రమౌళి బాధ్యతలు స్వీకరించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయన ఆధ్వర్యంలో పంచాయతీ మరింత అభివృద్ధి సాధించాలని ప్రజలు ఆకాంక్షించారు.



### జగన్ మోహన్ రెడ్డిని కలిసిన

# నారప్ప, వంశీ యాదవ్

**పామిడి, సూర్య వాస్తవం,నవంబర్ 6:** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజక వర్గం వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కా నారప్ప మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి వంశీ యాదవ్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ తో కలిసి ఈరోజున తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి హాజరై అనంతరం పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని కలిశామని,ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలను ఎండగడుతూ విద్యార్థులతో మరియు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే పార్టీని మరింత బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని వారికి దిశా నిర్దేశం చేశారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి మరియు పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి నాయకత్వంలో మరోసారి గుంతకల్లులో వైసీపీ జెండాను ఎగరవేసి మిమ్మల్ని తిరిగి ముఖ్యమంత్రిగా చేయటానికి వై.వి.ఆర్ అన్నని ఏమ్మెల్యే గా చేయటానికి సైనికుల్లా ముందుకు సాగి పనిచేస్తామని ఆయనకు తెలియజేసినట్లు పేర్కొన్నారు.



### మంత్రి నారా లోకేష్‌ను కలిసిన

# ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**నాయుడుపేట, సూర్య వాస్తవం నవంబర్ 6:** రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను సూళ్లూరు పేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. గురు వారం మంత్రి నారా లోకేష్ మాజీ ఏపీ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ చైర్మన్ మాలపాటి సుబ్బ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు నెల్లూరు జిల్లా దగదర్తి లోని వారి నివాసానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను

# సద్వినియోగం చేసుకోండి

- తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ



**తిరుపతి, సూర్య వాస్తవం నవంబర్ 6:** ప్రతి శుక్రవారం తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ గారు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 07 వ తేది శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు సుగుణమ్మ గారి నివాసం వద్ద ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగును. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలి.

### నిజాయితీకి నిలువుటద్దం

# ఆటోడ్రైవర్ చంద్రశేఖర్

### ఆటోలో ప్రయాణికులు మర్చిపోయిన 12 తులాల బంగారమున్న సూట్‌కేసును తిరిగిచ్చిన చంద్రశేఖర్

### ఆటోడ్రైవర్‌ను సన్మానించిన డీఎస్పీ



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, నవంబర్ 6:** అనంతపురం నగరంలోని తాడిపత్రి బస్టాండ్ పరిసరాల్లో శనివారం చోటుచేసుకున్న ఈ ఘటన ప్రస్తుతం నగరవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నంద్యాల జిల్లాకు చెందిన లక్ష్మీ తన భర్త, కుమారుడితో కలిసి అనంతపురం వచ్చింది. నగరంలోని 80 ఫీట్ రోడ్,




మారుతి నగర్‌లో జరిగే వివాహానికి వెళ్లేందుకు వారు ఆటోడ్రైవర్ చంద్రశేఖర్ ఆటో ఎక్కారు. రాంనగర్ వద్ద దిగిన తర్వాత తొందరలోనే తమ సూట్‌కేస్ ఆటోలో మర్చిపోయారు. రెండు గంటల తర్వాత బ్యాగు కనిపించకపోవడంతో లక్ష్మి తీవ్ర ఆందోళనకు గురై ఎక్కడికక్కడ వెతుకుతుండగా, మరోవైపు ఆటోడ్రైవర్ చంద్రశేఖర్ తన ఆటోలో సూట్‌కేస్ మిగిలిపోయినట్లు గమనించాడు. ఆయన వెంటనే లక్ష్మి దిగి వెళ్లిన ప్రదేశం వద్దకు తిరిగి వెళ్లి వారికోసం వెతికాడు, కానీ వారెక్కడా కనిపించకపోవడంతో చివరికి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి "ప్యాసింజర్లు మర్చిపోయిన సామాను ఇది" అంటూ సూట్‌కేస్‌ను పోలీసులకు అప్పగించాడు. వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు గారు సూట్‌కేస్ తెరిచి పరిశీలించగా అందులో సుమారు 12 తులాల బంగారం ఉందని గుర్తించారు. అదే సమయంలో లక్ష్మి కూడా స్టేషన్‌కి చేరుకుని తన సూట్‌కేస్ పోయిందని ఫిర్యాదు చేసింది. డీఎస్పీ ఆటో డ్రైవర్ని ప్రశంసించి శాలువా కప్పి అభినందించారు.

# కొత్తపేట గ్రామంలో పొలం పిలుస్తోంది ఫీల్డ్ డే





**గుత్తి, సూర్య వాస్తవం నవంబర్ 6:** గుత్తి మండలంలోని కొత్తపేట గ్రా మంలో వేరుశనగ పొలాలలో ఐ ఎన్ డి ఐ జి ఏపీ పొలం పిలుస్తోం ది క్షేత్ర దినోత్సవం చేయడం జరి గింది.గుత్తి ఏడిఏ వెంకట రాము డు అధ్యక్షతన మండలం వ్యవ సాయ అధికారి ముస్తాక్ అహమ ద్ ఆధ్వర్యంలో జరిగింది.అదే వి దంగా రైతులకు జాతీయ ఆహార భద్రతా మిషన్ ట్రైనింగ్ కార్యక్ర మం కొత్తపేటలో జరిగింది.ఈ ట్రై నింగ్ ప్రోగ్రాంలో ప్రధానంగా 2025 ఐఎన్ డి- జి ఏపీ పొలంబడి 30 రైతుల వేరుశేనగ పొలాలో నుంచి పంపించిన నాలుగు విత్తన శాంపి ల్ ఏపీ ఎస్ఓసీఏ గుంటూరు వా రు ఎటువంటి హానికర కెమికల్స్ లేని పంటగా గుర్తింపు అందుకు న్న రైతులను ఏడిఏ వెంకటరా ముడు ప్రశంసించారు.ఈ విధంగా పండించిన విత్తనాలు గౌతమపు రి వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘం ఎక్కువ ధరకు కొనుగో లు చేయబోతున్నట్లు తెలియచే యడం జరిగింది. అదే విదంగానే చరల్‌ఫార్మింగ్ వసుంధర రైతు లకు పెట్టుబడిలేని వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది.మరియు గుత్తి హార్టిక ల్చర్ ఆఫీసర్ మిత్రవిందా కొత్తపే ట గ్రామంలో మిరప పంట పొలా లో సందర్శించి రైతుల పాటించవ లసిన వ్యవసాయ పద్ధతులు మ రియు సూచనలు ఇచ్చారు.రైతు ల తమ పంట పొలాల్లో రబీలో వే యవలసి పంటలకు జిప్సం జింక్ ఎరువుల కొరకు ఆఫీసులోకి రిజి స్టర్ చేసుకొ వలసిందిగా తెలిపా రు.నల్లరేగడి నేలలో శనగ విత్తనా లు సబ్సిడీ కింద రైతులకు అంద చేస్తామని అదేవిధంగా పత్తి కొను గోలుకు ఆన్లైన్ అప్లై చేసుకోవడం తెలిపారు మరియు గుత్తి మండ లంలో ఉన్న గౌతమపురి ఎఫ్ పీ సీల్ రైతు వ్యవసాయ ఉత్పత్తిదా రుల సంఘం రబీలో వేరుశేనగ పంటకు విత్తనశుద్ధి,అలాగే రైతు ల ఇస్తున్న సేవలను గుర్తుచేసి వి నియోగించుకోవాలి అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఈ ఓ రాజ్యలక్ష్మి,అరుణ పొలం బడి కో ఆర్డినేటర్ నాగేష్,గౌతమ పూరి ఎఫ్ పి సి ల్ సతీష్,ఎఫ్ పిసిల్ డైరెక్టర్ గోపాల్ రైతు సహోదరులు పాల్గొన్నారు.



### భారత రాష్ట్రపతి తిరుమల పర్యటన ఏర్పాట్లపై

# టీటీడీ అదనపు ఈవో సమీక్ష

**తిరుపతి, సూర్య వాస్తవం నవంబర్ 6:** భారత దేశ గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నవంబరు 21వ తేదీన తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. తమ రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముందుగా నవంబరు 20న తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు. ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. ఈ నేప థ్యంలో రాష్ట్రపతి పర్యటన నిమిత్తం కావాల్సిన అన్ని ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని శ్రీపద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి రెండు రోజుల పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి లోపంలేకుండా, సమగ్ర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు ఈవో సూచించారు. ఎస్వీబీసీ సీఈఓ ఫణికుమార్ నాయుడు, సిఈ సత్యనారాయణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రామ్ చరణ్ 'పెద్ది' నుండి ఫస్ట్ సాంగ్..

## అదిరిపోయే ట్యూన్‌తో హైప్ పెంచిన రెహమాన్




**హైదరాబాద్, సూర్యవాస్తవం :**
**నవతెలంగాణ-హైదరాబాద్ :** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ "పెద్ది" నుంచి ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఫస్ట్ సాంగ్ అప్‌డేట్ వచ్చింది. మేకర్స్ ఒక బిగ్ సర్‌ప్రైజ్‌గా 'చికిరి' అంటూ సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్‌ని ప్రకటించారు. ఈరోజు (నవంబర్ 5) విడుదల చేసిన ప్రోమో వీడియోలో సాంగ్ బ్యాక్‌గ్రౌండ్ ట్యూన్ తో పాటు రామ్ చరణ్ యొక్క ఎనర్జిటిక్ హుక్ స్టెప్ ఫ్యాన్స్‌ని ఉర్రూతలూగిస్తోంది.
"చికిరి" పాటను ..నవంబర్ 7న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్టు టీమ్ ప్రకటించింది. ఈ సినిమాకి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. అయితే ఇక పాట గురించి వీడియోలో దర్శకుడు బుచ్చిబాబు సానా, ఇంకా రెహమాన్ మాట్లాడుకోగా.. పెద్ది గాడు (రామ్ చరణ్) తన గ్రామంలో హీరోయిన్ (జాన్వీ కపూర్)ను మొదటిసారి చూసే సందర్భంలో ఈ పాట వస్తుందట. ఆ క్షణంలో హీరో మనసులో కలిగిన భావాలను పదాల్లో మార్చినట్టుగా "కాటుక అక్కర్లేని కళ్ళు, ముక్కుపుడక అక్కర్లేని ముక్కు, అలంకరణ అక్కర్లేని అరుదైన చికిరిరా ఈ చికిరి" అనే లైన్ లో రావాలి అంటూ బుచ్చిబాబు వివరణ ఇవ్వగా.
రెహమాన్ ఈ లైన్ విన్న వెంటనే "చికిరి అంటే ఏమిటి?" అని అడిగితే, బుచ్చిబాబు "మా ఊరిలో ముద్దుగా, అందంగా ఉన్న అమ్మాయిని 'చికిరి' అని పిలుస్తారు" అని చెప్పారు.
అప్పుడు రెహమాన్ అదే పదం మీద సాంగ్ చేయాలని నిర్ణయించుకున్నారట. ప్రోమో చివరలో రామ్ చరణ్ నోటిలో బీడీతో చేసే మాస్ హుక్ స్టెప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ ఒక్క సీన్ చూసిన ఫ్యాన్స్ "ఇదే చరణ్ స్టైల్!" అంటూ ఫిదా అవుతున్నారు. పెద్ది సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు సెట్ చేయగా.. తాజాగా విడుదలైన సాంగ్ అప్ డేట్ మరింత బజ్ తెచ్చింది.



## అల్లు అర్జున్ కోసం కొత్త ప్రాజెక్టులు సిద్ధం

కథానాయకుడు అల్లు అర్జున్ మరికొన్ని కొత్త ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నారు. పుష్ప: ది రైజ్‌తో ఆయన బాలీవుడ్ స్థాయిలో గుర్తింపు పొందారు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మాణంలో ఈ పాన్ ఇండియా మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది పూర్తయిన తర్వాత దర్శకుడు ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో అర్జున్ నటించబోతున్నారు. దీనికి 'రవణం' అనే టైటిల్‌ను సిద్ధం చేశారని సమాచారం. మహేష్‌బాబు ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత అల్లు అర్జున్‌తో ఎస్‌ఎస్ రాజమౌళి సినిమా చేయనున్నారని అంటున్నారు. బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ సంజయ్ లీలా భన్సాలీతో కూడా బన్నీ స్క్రిప్ట్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అలాగే, బోయపాటి శ్రీను దర్శకత్వంలో సరైనోడు 2 రూపుదిద్దుకునే అవకాశముంది.



# చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని సాధించారు

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




**హైదరాబాద్, సూర్యవాస్తవం :**
ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్‌ను టీమిండియా కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ముంబాయి వేదికగా జరిగిన ఫైనల్ పోరులో దక్షణఫ్రికా టీంను 52 పరుగులతో తేడాతో ఇండియా చిత్తు చేసింది. దీంతో మహిళల జట్టుపై దేశవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. అదే విధంగా బుధవారం పీఎం ప్రధాని మోడీ టీం సభ్యులను ఆహ్వానించి అభినందించారు. తాజాగా భారత్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఉమెన్స్ టీంను ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించి అభినందించారు. చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని సాధించారని కొనియాడారు. అంతిమ పోరులో విజయం సాధించిన టీంతో ఉండటం చాలా ఆనందంగా ఉందని, ప్రపంచ వ్యాప్తంగా టీమిండియా విజయాన్ని భారతీయులు వేడుకగా జరుపుకుంటారని, జట్టు సభ్యులంతా ఇదే ఆటతీరతో దేశానికి కీర్తి ప్రతిష్ట మరిన్ని తీసుకురావాలని తాను ఆశిస్తున్నానని భారత మహిళల క్రికెట్ జట్టుతో అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము అన్నారు. ఆ తర్వాత టీమిండియా జెర్సీని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బహుమతిగా టీం సభ్యులంత కలిసి అందజేశారు.

# గోల్డ్‌కోస్ట్‌లో తిప్పేశారు

## 168 ఛేదనలో ఆసీస్ 199 ఆలౌట్
## 48 పరుగులతో భారత్ ఘన విజయం
## అక్షర్ పటేల్, వాషింగ్టన్, వరుణ్ మాయాజాలం



**గోల్డ్‌కోస్ట్ (ఆస్ట్రేలియా) :** గోల్డ్‌కోస్ట్‌లో భారత స్పిన్నర్లు మాయాజాలం సృష్టించారు. ఛేదనలో 67/1తో గెలుపు దిశగా సాగుతున్న ఆతిథ్య కంగారూలను స్పిన్ వలలో పడేశారు. 18.2 ఓవర్లలో 119 పరుగులకే కుప్పకూల్చి నాల్గో టీ20లో 48 పరుగుల తేడాతో భారత్‌కు ఘన విజయాన్ని కట్టబెట్టారు. వాషింగ్టన్ సుందర్ (3/3), అక్షర్ పటేల్ (2/20), వరుణ్ చక్రవర్తి (1/26) మాయ ముంగిట కంగారూ బ్యాటర్లు తేలిపోయారు. కెప్టెన్ మిచెల్ మార్ష్ (30, 24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25, 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) మినహా ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్ (46, 39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అభిషేక్ శర్మ (28, 21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివం దూబె (22), సూర్యకుమార్ యాదవ్ (20), అక్షర్ పటేల్ (21 నాటౌట్) రాణించారు. స్పిన్ త్రయం మాయతో నాల్గో టీ20లో గెలుపొందిన భారత్.. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2–1తో తిరుగులేని ఆధిక్యం సాధించింది. సిరీస్‌లో ఆఖరు మ్యాచ్ శనివారం బ్రిస్బేన్‌లో జరుగనుంది. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

### స్పిన్ మాయాజాలం

168 పరుగుల ఛేదనలో ఆస్ట్రేలియా ఓ దశలో 67/1తో పటిష్టంగా కనిపించింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (30), మాథ్యూ షార్ట్ (25) తొలి వికెట్‌కు ధనాధన్ ఆరంభాన్ని అందించారు. పవర్‌ప్లేలోనే బంతి అందుకున్న అక్షర్ పటేల్.. మాథ్యూ షార్ట్ వికెట్‌తో భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. జోరుమీదున్న జోశ్ ఇంగ్లిశ్ (12) సైతం అక్షర్ మాయలో పడినా.. ఆసీస్ దూకుడు తగ్గలేదు. ఈ సమయంలో శివం దూబె వరుస వికెట్లతో మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. అర్ష్‌దీప్ సింగ్ మెరుపు క్యాచ్‌తో మిచెల్ మార్ష్ నిష్క్రమించగా..ఓ సిక్స్, ఫోర్‌తో దూకుడుమీదున్న టిమ్ డెవిడ్ (14) సైతం దూబె ఓవర్లో అవుటయ్యాడు. 11.3 ఓవర్లలో 91/4తో కష్టాల్లో కూరుకున్న ఆసీస్‌ను వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, బుమ్రాలు కోలుకోనివ్వలేదు. జోశ్ ఫిలిప్ (10), మార్కస్ స్టోయినిస్ (17), మాక్స్‌వెల్ (2), బెన్ (5), జేవియర్ (0), జంపా (0)లు భారత బౌలర్లకు దాసోహం అయ్యారు. 8 బంతుల్లో 3 పరుగులకు 3 వికెట్లు పడగొట్టిన వాషింగ్టన్ తోక కత్తిరించాడు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in







# విజయవంతంగా శ్రీవారి సారె ట్రయల్ రన్



**తిరుపతి, సూర్య వాస్తవం నవంబర్ 6:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన నవంబరు 25న పంచమీ తీర్థం సందర్భంగా తిరుమల నుండి వచ్చే శ్రీవారి సారె ఊరేగింపు ట్రయల్ రన్ గురువారం విజయవంతంగా నిర్వహించారు. తిరుపతిలోని చెన్నారెడ్డి కాలనీలో గల శ్రీ వినాయక స్వామివారి ఆలయం నుండి శ్రీవారి సారె ఊరేగింపు ట్రయల్ రన్ మొదలైంది. అక్కడి నుండి ఏనుగుపై సారెను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ముందుగా శ్రీ కోదండరామాలయం, చిన్నబజారు వీధి, పాత హుజుర్ ఆఫీస్, శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయం, బండ్ల వీధి, ఆర్‌టిసి బస్టాండు, పద్మావతి పురం, మార్కెట్ యార్డు, శిల్పారామం మీదుగా తిరుచానూరులోని పసుపు మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దగల మండపానికి సారెను వేంచేపు చేశారు. టిటిడి డెప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, విఆర్ శాంతి, ఎస్ఇ మనోహర్, విజివో గిరిధర్, ఆలయ అర్చకులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై?



**రాజమండ్రి, సూర్య వాస్తవం నవంబర్ 6:** రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు. రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

# పితానికి మంత్రి యోగం



**ఏలూరు, సూర్య వాస్తవం నవంబర్ 6:** మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తనకంటూ ఒక రోజు వస్తుందని బలంగా నమ్ముతున్నారు. తన ప్రధాన అనుచరులకు కూడా ఇదే చెబుతున్నారట. పితాని సత్యనారాయణ సీనియర్ నేతగా ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సామాజికవర్గానికి బలమైన నేత. ఆయన వెంటే లక్కు ఉంటుందని అందరూ భావిస్తారు. పార్టీ మారినా అధికారంలోకి రావడమే కాకుండా మంత్రి పదవి కూడా ఇంటికి వచ్చి తలుపు తడుతుందని ఆయన అనుచరులు భావిస్తారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే చాలు తమ నేతకు మంత్రి పదవి గ్యారంటీ అని విశ్వసిస్తారు ఆయన అనుచరులు. బలమైన శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణకు ఈసారి మాత్రం మంత్రివర్గంలో స్థానం దక్కలేదు. పితాని సత్యనారాయణ కు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి దక్కింది. ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చినా చంద్రబాబు పితానికి ఆలస్యంగానైనా మంత్రి పదవి ఇచ్చారు. బలమైన శెట్టి బలిజ సామాజిక వర్గం కావడం, ఆయన సామాజిక వర్గం ఐదారు శాసనసభ నియోజకవర్గాల్లో బలంగా ఉండటంతో ప్రతి పార్టీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ఎప్పుడూ జరుగుతుంది. పెనుగొండ, ఆచంట నుంచి నాలుగు సార్లు పితాని సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు మంత్రి పదవిని దక్కించుకున్నారు. శెట్టి బలిజ సామాజిక వర్గానికి చెందిన పితాని సత్యనారాయణ కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఒక వెలుగు వెలిగారు. ఆయన తొలుత వైసీపీలో చేరాలనుకుని 2014లో ఆయన టీడీపీలో చేరి తిరిగి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో జగన్ హవా ముందు ఆయన ఓటమి పాలయినా పార్టీలో ఉండి తిరిగి గెలుపొందారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ గెలిచారు. ఇటు కూటమి కూడా అధికారంలోకి వచ్చింది. కానీ మంత్రి పదవిమాత్రం దక్కలేదు. ఆయన స్థానంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వాసంశెట్టి సుభాష్ కు మంత్రి పదవి దక్కింది. వాసంశెట్టి సుభాష్‌కూడా శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందినవారే. దీంతో పితాని సత్యనారాయణకు మంత్రి పదవి దక్కకుండా పోయింది. రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తొలిసారి గెలిచిన వాసంశెట్టి సుభాష్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని, తమ నేత పితాని సత్యనారాయణకు ఖచ్చితంగా విస్తరణలో కేబినెట్ లో చోటు దక్కుతుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి. అయితే పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టున్న నేత పితానికి మంత్రి పదవి ఇస్తారా? వాసంశెట్టిని కొనసాగిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

# సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం

**సూళ్లూరుపేట, సూర్య వాస్తవం నవంబర్ 6:** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, నాయుడుపేట డియస్పి జి. చెంచు బాబు గారి పర్యవేక్షణలో, సైబర్ భద్రతా చర్యలలో భాగంగా ఈ రోజు సూళ్లూరుపేట పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖలో ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిర్వహించగా, బ్యాంకుకు వచ్చిన వినియోగదారులకు సైబర్ నేరాల వివిధ రూపాలు (ఫేక్ కాల్స్, OTP మోసాలు, ఫిషింగ్ లింకులు, బ్యాంకింగ్ మోసాలు మొదలైనవి) గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ గారు పాల్గొని, వినియోగదారులకు సురక్షితమైన బ్యాంకింగ్ పద్ధతులపై విలువైన సూచనలు అందించారు.

**ప్రజలకు ముఖ్య సూచనలు**

బ్యాంక్ పేరుతో OTP, ATM పిన్, లేదా ఖాతా వివరాలు అడిగే కాల్స్ లేదా మెసేజులను నమ్మకండి. బ్యాంక్ అధికారులు ఎప్పుడూ వ్యక్తిగత వివరాలు లేదా OTP అడగరు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దుబీ తెలియని యాప్స్ డౌన్‌లోడ్ చేయవద్దు. ఆన్లైన్ మోసానికి గురైతే తక్షణమే 1930 నంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కి ఫిర్యాదు చేయండి లేదా www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు నమోదు చేయండి. మీ ఖాతా మరియు ఫోన్ భద్రత మీ చేతుల్లోనే ఉంటుంది ు అప్రమత్తంగా ఉండడం ద్వారా మోసాలను నివారించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో సైబర్ భద్రతపై అవగాహన పెంచడం, మరియు ఇలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండే అలవాటు పెంచడం ప్రధాన ఉద్దేశం. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని, తమ సందేహాలను పోలీసులు మరియు బ్యాంక్ సిబ్బందిని అడిగి సమాధానాలు పొందారు. “జిల్లా ఎస్పీ గారు ప్రజలందరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు.”

# డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు

**తిరుపతి, సూర్య వాస్తవం నవంబర్ 6:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ ఆచారి, గారి పర్యవేక్షణలో ఈ రోజు తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశంతో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన 44 మందిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 17 మందిపై కూడా కేసులు బుక్ చేయడం జరిగింది. తదనంతరం, గౌరవ, 3వ అదనపు జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరుపతి సంధ్యారాణి విచారణ జరిపి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పాల్గొన్న 44 మందికి ఒక్కొక్కరికి ?10,000/- చొప్పున జరిమానా విధించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 17 మందికి ఒక్కొక్కరికి 500/- చొప్పున జరిమానా విధించారు. మొత్తం జరిమానా మొత్తం 4,48,500/- (నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు).

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854